Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............ సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్లెములలో నుంచబడిన బంగారు పండ్లవంటిది సామెతలు 25:11

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :



**Editor & Publisher:**
Bro. Isaac E. Kusuma
Malikipuram-533 253
E.G.Dist., A.P., India

**Founder&President:**
A.O.T.L.E-India
Marriage Registrar
www.aotle-india.org

E-Mail : satyamunakaiporatam@gmail.com
E-Mail : isaacekusuma@gmail.com
Phone : 98493 85038
Free Phone : 92989 03470

VOLUME : 14 ETHANIM-KISLEV 5774 (OCT-NOV 2013) PAGES:4 ISSUE 182,183

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ ఆచరించే వారలారా!

## మీకు సమాధానం కలుగును గాక!!

ప్రియ సహోదరీ సహోదరులారా! మీ అందరికీ పరమతండ్రియైన యావె నామమున షలోమ్..! మీరు యావెను నమ్మారు, మంచిది. కాని మీరు యావె చెప్పినట్లు చేయుటలేదు గనుకనే మీకు వ్రాయుచున్నాను. మానవ జీవితము అమూల్యమైనదియు, గొప్పదియునై యున్నది. గనుక యావె తన చిత్తము నెరవేర్చుటకు భూమిమీద మానవుని సృజించెను. మానవులంత యావె చిత్తమును నెరవేర్చవలసియున్నది. మానవకోటికి ఇచ్చిన ఆజ్ఞలను కట్టడలను పండుగలు ధర్మశాస్త్రమును ఆచరించబద్ధులమై ఉన్నాము గనుక యావె ఇలా సెలవిచ్చుచున్నాడు.

*ప్రసంగి 12:13:* ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; యెలోహీమ్ యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి.

గనుక మానవులంతా యావె చిత్తమును నెరవేర్చవలెను ఎందుకంటే !

***కీర్తనలు 82:1:*** యావె సమాజములో యావె నిలిచియున్నాడు. దైవముల మధ్యను ఆయన తీర్పు తీర్చుచున్నాడు.

యావె సమాజమందిరములో యావె నియామకకాలములు క్రమముగా జరగవలయును.

నియామక కాలములు అంటే ఏమిటి? నియామక కాలములు అనగా పండుగలు

***లేవీయకాండము 23:1...***

1. పస్కా పండుగ
2. పులియని రొట్టెల పండుగ
3. పెంతెకోస్తు పండుగ
4. జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ
5. పాప ప్రాయశ్చిత్తార్థ, పర్ణశాలల పండుగలు
6. నెలపొడుపు విశ్రాంతిదినము
7. వారము వారము విశ్రాంతిదినము పండుగ

ఈ పండుగలు పరమతండ్రియైన యావె ఆత్మస్వరూపుడుగా వున్నప్పుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చెను. వారు క్రమము చొప్పున అనుసరించుచు వచ్చిరి. ఆత్మస్వరూపుడుగా వున్న యావె శరీరదారుడుగా మనుష్యకుమారునిగా జన్మించి ఆయన క్రమముకు ఆయనే లోబడుచు వచ్చెను. పాతనిబంధనలో వ్రాయబడిన ప్రకారం క్రొత్త నిబంధనలో అనుసరించుచు వచ్చెను.

***లూకా 2:41:*** పస్కా పండుగప్పుడు ఆయన తల్లిదండ్రులు ఏటేట యరూషలేముకు వెళ్లుచుండువారు. ఆయన పండ్రెండేళ్లవాడైయున్నప్పుడు ఆ పండుగ ఆచరించుటకై వాడుక చొప్పున వారు యరూషలేముకు వెళ్లిరి.

***యోహాను 7:2:*** యూదుల పర్ణశాలల పండుగ సమీపించెను గనుక ఆయన సహోదరులు ఆయనను చూచి-నీవు చేయుచున్న క్రియలు నీ శిష్యులును చూచునట్లు ఈ స్థలము విడిచి యూదయకు వెళ్లుము.

పాతనిబంధనలో వ్రాయబడిన ప్రకారము యషువ క్రమము చొప్పున ఆచరించుకుంటూ వచ్చెను. ఆ ప్రకారమే 12మంది శిష్యులు, అపోస్తలుడైన సౌలును నడుచుకుంటూ వచ్చిరి.

***1కొరింథీయులకు 11:1:*** నేను మెస్సీయను పోలి నడచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి.

ఇప్పుడు మనము ఎవరిని పోలి నడవాలి? పరమతండ్రియైన యావె యషువ మెస్సీయను పోలి నడవాలి. ఆయన పండుగలనే ఆచరించాలి ఆ పండుగలు పరిశుద్ధ గ్రంథములో ఉన్నవి. కాని ఇప్పుడు ఏ పండుగలు ఆచరించుచున్నాము?

1. ఆదివారం ఆరాధన
2. క్రిస్ట్‌మస్
3. గుడ్‌ఫ్రైడే
4. ఈస్టర్
6. డిశెంబరు 31 మరియు క్రొత్త సంవత్సరము
7. భస్మ బుధవారము

ఇవి ఆచరించుచున్నాము. ఇవి పరిశుద్ధ గ్రంథములో లేని పండుగలు. ఇవి వాక్యానుసారమైనవి కావు. ఇవి ఎవరి పండుగలు? ఇవి కాన్‌స్టంటైన్ అనే చక్రవర్తి పెట్టిన పండుగలు. ఈ పండుగలను కాన్‌స్టంటైన్ చక్రవర్తి ప్రవేశపెట్టి క్రైస్తవులను నాశనమునకు నడిపించుటకు కారకుడయ్యాడు.

### కాన్‌స్టంటైన్ చక్రవర్తి అడుగుజాడలలో నడుస్తున్న క్రైస్తవ ప్రపంచం

క్రైస్తవులు అనగా రోమీయులు. రోమీయులే ఈ పండుగలు ఆచరిస్తారు. ఈ పండుగలు పరిశుద్ధ గ్రంథములో లేనప్పటికీ కూడా వీటిని తీసుకువచ్చి యషువ మెస్సీయ సమాజమునకు అంటగట్టిరి. ఏలాగంటే క్రిస్ట్‌మస్‌లో ఆయన జన్మించాడని, గుడ్‌ఫ్రైడేలో మరణించాడని, ఈస్టర్‌లో తిరిగి లేచాడని, ఆదివారం ఆరాధన చేయాలని, ఈలాంటివి వాక్యాలలో ఆధారాలు లేనప్పటికి కూడా లోకమంతా చేసుకుంటూ పోవుచున్నారు. వీటిని గురించి వాక్యం తెలిసినవారు అడిగితే-లోకమంతా చేస్తున్నారు గదా మీరెవరు కాదనడానికి, చేయకూడదు అని చెప్పడానికి? అని అంటారు.

అయితే లోకము దాని ఆశయు గతించిపోవునని యషువ చెప్పుచున్నాడు. అయితే మీరు యషువ మరణదినం గుడ్‌ఫ్రైడే అనియు లేచిన దినం ఈస్టర్ అనియు తలంచుకొనుచున్నారు. వాటిని చేయుటకు 40 దినములు ఎంచుకొనుచున్నారు. వాటిలో మొదటి దినము భస్మబుధవారముగా కూడుకొని 40 దినములు ఆలయంలో ప్రార్థన చేయుచు ఉపవాసం ఉంటూ గుడ్‌ఫ్రైడేతోనూ, ఈస్టర్‌తోనూ ముగిస్తారు.

అయితే వాక్యము తెలిసినవారు ఇవి వేటికి సాదృశ్యమైనవి అని అడిగితే మెస్సీయ శ్రమదినాలకి సాదృశ్యముగా ఉన్నాయని చెబుతారు. మెస్సీయ 40 దినాలు ఎక్కడ శ్రమపడ్డాడు అని అడిగితే మెస్సీయ 40 దినాలు ఉపవాసము లేడా అని అంటారు. అయితే ఆయన 40 దినాలు ఉపవాసము ఉన్నాడు గాని ఎప్పుడు ఉన్నాడు? కార్య ఆరంభమందు వున్నాడు గాని కార్య అంతమందు లేదు.

***మత్తయి 4:1:*** అప్పుడు యషువ అపవాది చేత శోధింపబడుటకు ఆత్మవలన అరణ్యమునకు కొనిపోబడెను. నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా అని వాక్యము వున్నది.

అంతేగాని 40 దినాలు ఎక్కడ కూడా ఆయన శ్రమ పొందలేదు అయితే ఆయన పొందిన శ్రమ గొప్పదై యున్నది. ఆ దినము ఒకే ఒక దినము అది పస్కా పండుగలో శ్రమపొందిన దినము. అంతేగాని 40 దినాలు శ్రమ పడింది కాదు.(అది బైబిలు ప్రకారంగా నీసాన్ 14వ తేదీ)

ప్రియ సహోదరీ సహోదరులారా, మీకు సమాధానం కలుగును గాక! వాక్యానుసారంగా ఆయన మరణదినం మీకు తెలియబడును. మీరు ఇప్పుడే వాక్యమును పరిశీలించండి. ఇప్పుడు వాక్యమును చూద్దాం!

***లేవీ 23:5:*** మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు యావె పస్కాపండుగ జరుగును.

మొదటినెల అనగా జనవరి అనుకుంటారేమో, కాదు **అబీబ్** నెల ఇది ఇశ్రాయేలీయుల నెల.

***ద్వితీ 16:1:*** అబీబ్ నెలను ఆచరించి నీ ఎలోహీం అయిన యావెకు పస్కాపండుగ జరగవలయును.

***ద్వితీ 16:6:*** నీ ఎలోహీం అయిన యావె తన నామమును స్థాపించుటకై ఏర్పరచుకొను స్థలములోనే నీవు ఐగుప్తులోనుండి బయలుదేరి వచ్చినవేళను, అనగా సూర్యుడు అస్తమించు సాయంకాలమున పస్కాపశువును వధించి....

### ఇదే పండుగ క్రొత్త నిబంధనలో చూద్దాం!

***లూకా 22:1:*** పస్కా అనబడిన పులియనిరొట్టెల పండుగ సమీపించెను.

పస్కా అనేది ఒక దినం మరియు పులియని రొట్టెల పండుగ ఏడు దినములు. పస్కా మరియు పులియనిరొట్టెల దినములు కలిపితే 8 దినముల పండుగ. ఆయన శ్రమ పొందింది పస్కా పండుగలోనే గనుక *పస్కా అనగా 24గంటలు. రాత్రి 12 గంటలు పగలు 12 గంటలు. రాత్రి ఏమి జరిగింది పగలు ఏమి జరిగింది. మొత్తం 24 గంటలలో ఏమి జరిగిందో చూద్దాం!*

### 24 గంటలు ఏమి జరిగింది?

### యషువ మెస్సీయను పట్టుకోవడానికి ఎలా ఆలోచన చేసారో చూడండి.

***మత్తయి 26:2:*** రెండు దినములైన పిమ్మట పస్కాపండుగ వచ్చుననియు అప్పుడు మనుష్యకుమారుడు

మ్రాను వేయబడుటకై అప్పగింపబడుదునని మీకు తెలియునని చెప్పెను. ఆ సమయమున ప్రధాన యాజకులును ప్రజల పెద్దలును కయప అను ప్రధానయాజకుని మందిరములోనికి కూడి వచ్చి యషువను మాయోపాయము చేత పట్టుకొని చంపవలెనని యేకమై ఆలోచన చేసిరి. అయితే ప్రజలలో అల్లరి కలుగకుండునట్లు పండుగలో వద్దని చెప్పుకొనిరి.

**ఇస్కరియోతు యూదాలో సాతాను ప్రవేశించుట**

***లూకా 22:3:*** అంతట పండ్రెండు మంది శిష్యుల సంఖ్యలో చేరిన ఇస్కరియోతు అనబడిన యూదాలో సాతాను ప్రవేశించెను. గనుక వాడు వెళ్ళి, ఆయనను వారికేలాగు అప్పగింపవచ్చునో దానిని గూర్చి ప్రధాన యాజకులతోను అధిపతులతో మాటలాడెను.

**వెండినాణెములు**

***మత్తయి 26:15:*** నేనాయనను మీకప్పగించినయెడల నాకేమి ఇత్తురని వారిని అడిగెను. అందుకు వారు ముప్పది వెండి నాణెములు తూచి వానికి ఇచ్చిరి. వాడప్పటినుండి ఆయనను అప్పగించుటకు తగిన సమయము కనిపెట్టుచుండెను.

**ఆ సమయం ఆసన్నమైనది గనుక సాయంకాలం అనగా 6గంటలు మొదలుకొని తెల్లవారుజాము కోడికూయు వరకు ఏం జరిగింది**

<u>ఇప్పుడు 24గంటలు మొదలయింది</u>

***మత్తయి 26:17-19:*** పులియని రొట్టెల పండుగలో మొదటిదినమందు, శిష్యులు యషువనొద్దకు వచ్చి పస్కాను భుజించుటకు మేము నీకొరకు ఎక్కడ సిద్ధపరచగోరుచున్నావని అడిగిరి. అందుకాయన-మీరు పట్టణమందున్న ఫలాని మనుష్యునియొద్దకు వెళ్ళి-నా కాలము సమీపమైయున్నది; నా శిష్యులతోకూడ నీయింట పస్కాను ఆచరించెదనని బోధకుడు చెప్పుచున్నాడని అతనితో చెప్పుడనెను. యషువ తమకాజ్ఞాపించిన ప్రకారం శిష్యులు చేసి పస్కాను సిద్ధపరచిరి.

**సాయంకాలం**

***మత్తయి 26:20-25:*** సాయంకాలమైనప్పుడు ఆయన పండ్రెండుమంది శిష్యులతో కూడ భోజనమునకు కూర్చుండెను. వారు భోజనము చేయుచుండగా ఆయన-మీలో ఒకడు నన్ను అప్పగించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. అందుకు వారు బహు దు:ఖపడి ప్రతివాడును- తండ్రీ, నేనా? అని ఆయనను అడుగగా ఆయన-నాతోకూడా పాత్రలో చెయ్యి ముంచినవాడెవడో వాడే నన్ను అప్పగించువాడు. మనుష్యకుమారుని గూర్చి వ్రాయబడిన ప్రకారం ఆయన పోవుచున్నాడు గాని యెవని చేత మనుష్యకుమారుడు అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమ; ఆ మనుష్యుడు పుట్టి యుండని యెడల వానికి మేలు అని చెప్పెను. ఆయనను అప్పగించిన యూదా-బోధకుడా, నేనా? అని అడుగగా ఆయన -నీవన్నట్టే అనెను.

**రొట్టె-ద్రాక్షారసము : సాయంకాలము**

***మత్తయి 26:26-29:*** వారు భోజనము చేయుచుండగా యషువ ఒక రొట్టె పట్టుకొని, దాని ఆశీర్వదించి, విరిచి తన శిష్యులకు ఇచ్చి-మీరు తీసుకొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె, పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి-దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. నా తండ్రి రాజ్యములో మీతో కూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగుదినమువరకు, ఇకను దానిని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను.

**రాత్రి**

***మత్తయి 26:30-32***: అంతట వారు కీర్తనపాడి ఒలీవల కొండకు వెళ్ళిరి. అప్పుడు యషువ వారిని చూచి-ఈ రాత్రి మీరందరు నా విషయమై అభ్యంతరపడెదరు. ఏలయనగా-గొఱ్ఱెల కాపరిని కొట్టుదును, మందలోని గొఱ్ఱెలు చెదరిపోవును అని వ్రాయబడి ఉన్నది గదా.

**గెత్సేమనేలో ప్రార్థనలు: రాత్రి**

***మత్తయి 26:36-37:*** అంతట యషువ వారితోకూడ గెత్సేమనే అనబడిన చోటికి వచ్చి-నేను అక్కడికి వెళ్ళి ప్రార్థన చేసి వచ్చువరకు మీరు ఇక్కడ కూర్చుండుడని శిష్యులతో చెప్పి పేతురును, జెబెదయి ఇద్దరు కుమారులను వెంటబెట్టుకొనిపోయి, దు:ఖపడుటకును చింతాక్రాంతుడగుటకును మొదలుపెట్టెను.

**ముమ్మారు 3సార్లు ప్రార్థనలు: రాత్రి**

**ప్రార్థన-1**

***మత్తయి 26:38:*** అప్పుడు యషువ-మరణమగునంతగా నా ప్రాణము బహు దు:ఖములో మునిగియున్నది. మీరు ఇక్కడ నిలచి నాతోకూడ మెలకువగా నుండుడని వారితో చెప్పి కొంతదూరము వెళ్ళి, సాగిలపడి-నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము అని ప్రార్థించెను.

**ప్రార్థన-2**

***మత్తయి 26:42:*** మరల రెండవ మారు వెళ్ళి-నా తండ్రి, నేను దీనిని త్రాగితేనే గాని ఇది నాయొద్దనుండి తొలగిపోవుట సాధ్యము కానియెడల, నీ చిత్తమే సిద్ధించుగాక అని ప్రార్థించెను.

**ప్రార్థన-3**

***మత్తయి 26:44:*** ఆయన వారిని మరల విడిచి వెళ్ళి, ఆ మాటలే చెప్పుచు మూడవ మారు ప్రార్థనచేసెను.

**ఆ గడియ వచ్చియున్నది : రాత్రి**

**ఆయనను పట్టుకొనుటకు..**

***మత్తయి 26:45,46:*** అప్పుడాయన తన శిష్యుల యొద్దకు వచ్చి-ఇక నిద్రపోయి అలసట తీర్చుకొనుడి; ఇదిగో ఆ గడియ వచ్చియున్నది మనుష్యకుమారుడు పాపుల చేతికిఅప్పగింపబడుచున్నాడు; లెండి వెళ్ళుదము; ఇదిగో నన్ను అప్పగించువాడు సమీపించియున్నాడని వారితో చెప్పెను.

**ఇస్కరియోతుయూదా వచ్చెను : రాత్రి**

***మార్కు 14: 47-50:*** ఆయన ఇంకను మాట్లాడుచుండగా పండ్రెండుమంది శిష్యులలో ఒకడైన ఇస్కరియోతు యూదా వచ్చెను. వానితోకూడ బహుజనులు కత్తులు గుదియలు పట్టుకొని ప్రధానయాజకులయొద్దనుండియు శాస్త్రులయొద్దనుండియు పెద్దలయొద్దనుండియు వచ్చిరి. ఆయనను అప్పగించువాడు-నేనెవరిని ముద్దుపెట్టుకొందునో ఆయనే యషువ; ఆయనను పట్టుకొని భద్రముగా కొనిపోవుడని వారికి గుర్తు చెప్పియుండెను. వాడు ఆయనయొద్దకు వచ్చి-బోధకుడా నీకు శుభమని చెప్పి ఆయనను ముద్దుపెట్టుకొనగా, వారు ఆయనమీద పడి ఆయనను పట్టుకొనిరి. దగ్గర నిలిచియున్నవారిలో ఒకడు కత్తిదూసి ప్రధానయాజకుని దాసుని కొట్టి వాని చెవి తెగనరికెను. అందుకు యషువ మీరు బందిపోటు దొంగమీదకి వచ్చినట్లు కత్తులతోను గుదియలతోను నన్ను పట్టుకొన వచ్చితిరా? నేను ప్రతిదినము యావెఆలయంలో మీయొద్ద ఉండి బోధించుచుండగా, మీరు నన్ను పట్టుకొనలేదు. అయితే లేఖనములు నెరవేరునట్లు ఇలాగు జరుగుచున్నదని చెప్పెను. అప్పుడు వారందరు ఆయనను విడచి పారిపోయిరి.

ఈ రాత్రియే యషువను పట్టుకొని ఎవరి దగ్గరకు ఎవరి యెదుటికి తీసుకెళ్ళారో ఆ రాత్రి నుండి యషువ శ్రమ పొందెను, ఆ శ్రమ గొప్పదై యుండెను. ఇప్పుడు ఎవరియొద్దకు యషువను తీసుకెళ్ళారో చూడండి.

**మొదటిసారి అన్నయొద్దకు : రాత్రి**

***యోహాను 18:12-14:*** అంతట సైనికులును సహస్రాధిపతియు, యూదుల బంట్రౌతులను యషువను పట్టుకొని ఆయనను బంధించి, మొదట అన్న యొద్దకు ఆయనను తీసికొనిపోయిరి. అతడు ఆ సంవత్సరము ప్రధానయాజకుడైన కయపకు మామ. కయప-ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట ప్రయోజనకరమని యూదులకు ఆలోచన చెప్పినవాడు.

యోహాను సువార్త 18:22, 24 వరకు చదవండి.

**రెండవసారి ప్రధానయాజకుల యొద్దకు : రాత్రి**

***మత్తయి 26:57:*** యషువను పట్టుకొనిన వారు ప్రధానయాజకుడైన కయప యొద్దకు ఆయనను తీసుకొనిపోగా అక్కడ శాస్త్రులును పెద్దలును కూడియుండిరి.

***మత్తయి 26:59:*** ప్రధానయాజకులును, మహాసభవారందరును, యషువను చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధసాక్ష్యములు వెతుకుచుండిరి కాని !

**అబద్ధసాక్షులు : రాత్రి**

***మత్తయి 26:60-62:*** అబద్ధసాక్షులు అనేకులు వచ్చినను సాక్ష్యమేమియు దొరకలేదు. తుదకు ఇద్దరు మనుష్యులు వచ్చి వీడు యావెఆలయమును పడగొట్టి మూడు దినములలో దానిని కట్టగలనని చెప్పెననిరి. ప్రధాన యాజకుడు లేచి-నీవు ఉత్తరమేమియు చెప్పవా? వీరు నీమీద పలుకుచున్న సాక్ష్యమేమని అడుగగా యషువ ఊరకుండెను.

**నీవు మెస్సీయవైతే : రాత్రి**

***మత్తయి 26:63-65:*** అందుకు ప్రధానయాజకుడు ఆయనను చూచి-నీవు యెలోహీం కుమారుడవైన మెస్సీయవైతే ఆ మాట మాతో చెప్పుమని జీవముగల యెలోహీం తోడని నీకు ఆనబెట్టుచున్నాననెను. అందుకు యషువ-నీవన్నట్టే. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురని చెప్పగా ప్రధానయాజకుడు తన వస్త్రము చింపుకొని -వీడు దేవదూషణ చేసెను, మనకిక సాక్షులతో పనియేమి? ఇదిగో ఈ దూషణ మీరిప్పుడు విన్నారు.

**మెస్సీయను కొట్టుట : రాత్రి**

***మత్తయి 26:66-68:*** మీకేమి తోచుచున్నదని అడిగెను అందుకు వారు-వీడు మరణమునకు పాత్రుడనిరి. అప్పుడు వారు ఆయన ముఖము మీద ఉమ్మివేసి, ఆయనను గుద్దిరి; కొందరు ఆయనను అరచేతులతో కొట్టి-మెస్సీయ, నిన్ను కొట్టినవాడెవడో ప్రవచింపుమనిరి. ఇక్కడ ప్రధానయాజకుడు యషువను కొట్టించి శ్రమపెట్టెను. ఇది కోడికూయక మునుపే జరిగింది.

**పేతురు బొంకుట కోడికూయుట : రాత్రి**

***మత్తయి 26:73-75:*** కొంతసేపైన తరువాత అక్కడ నిలిచియున్న వారు కేఫా యొద్దకు వచ్చి -నిజమే, నీవును వారిలో ఒకడవే; నీ పలుకు నిన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నదని అతనితో చెప్పిరి. అందుకు అతడు-ఆ మనుష్యుని నేనెరుగనని చెప్పి శపించుకొనుటకును, ఒట్టుపెట్టుకొనుటకును మొదలుపెట్టెను. వెంటనే కోడికూసెను. కనుక-కోడికూయక మునుపు నీవు నన్నెరుగనని ముమ్మారు చెప్పెదవని యషువ తనతో అనిన మాట పేతురు జ్ఞాపకము తెచ్చుకొని వెలుపలికి పోయి సంతాపపడి యేడ్చెను.

ఇదంతయు పస్కా రోజు సాయంత్రం 6గంటలు మొదలుకొని రాత్రి అంతయు తెల్లవారుజామువరకు యషువను ఇక్కడికి అక్కడికి త్రిప్పుతూనే ఉన్నారు. సాయంత్రం 6గంటలనుండి ఉదయం 6గంటల వరకే ఇదంతయు జరిగింది.

12 గంటలు-ఇప్పటి వరకు జరిగింది మనం చూసాం!

12గంటలు-ఇకముందు జరిగేది మనం చూద్దాం!

ఉదయం 6గంటలు మొదలుకొని ఉదయం 9 గంటల వరకు మధ్యలో ఏమి జరిగిందో చూడండి:

**ఉదయం 6 గంటలు మొదలుకొని ఉదయం 9 గంటల వరకు**

***మత్తయి 27:1,2:*** ఉదయమైనప్పుడు ప్రధానయాజకులును, ప్రజల పెద్దలందరును యషువను చంపింపవలెనని ఆయనకు విరోధముగా ఆలోచనచేసి ఆయనను బంధించి, తీసుకొనిపోయి అధిపతియైన పొంతిపిలాతునకు అప్పగించిరి.

**పిలాతుయొద్దకు : పగలు**

***లూకా 23:1-6:*** అంతట వారందరు లేచి ఆయనను పిలాతునొద్దకు తీసుకొని పోయి-ఇతడు మా జనమును తిరగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్ను ఇయ్యవద్దనియు తానే మెస్సీయను ఒక రాజనియు చెప్పగా మేము వింటిమని ఆయన మీద నేరము మోపసాగిరి. పిలాతు -నీవు యూదుల రాజువా అని ఆయనను అడుగగా ఆయన-నీవన్నట్టే అని అతనితో చెప్పెను. పిలాతు ప్రధానయాజకులతోను జనసమూహములతోను-ఈ మనుష్యునియందు నాకు ఏ నేరమును కనబడలేదనెను. అయితే వారు-ఇతడు గలిలయ దేశము మొదలుకొని ఇంతవరకును యూదయ దేశమందంతటను ఉపదేశించుచు ప్రజలను రేపుచున్నాడని మరింత పట్టుదలగా చెప్పిరి. పిలాతు ఈ మాట విని-ఈ మనుష్యుడు గలిలయుడా అని అడిగి...

**హేరోదువద్దకు : పగలు**

***లూకా 23:7-11:*** ఆయన హేరోదు అధికారము క్రింద ఉన్న ప్రదేశపు వాడని తెలుసుకొని హేరోదునొద్దకు ఆయనను పంపెను. హేరోదు ఆ దినములలో యెరూషలేములో ఉండెను. హేరోదు యషువను చూచి మిక్కిలి సంతోషించెను. ఆయనను గూర్చి చాలా సంగతులు వినినందున ఆయన ఏదైనను ఒక సూచకక్రియ చేయగా చూడ నిరీక్షించి, బహుకాలము నుండి ఆయనను చూడగోరెను. ఆయనను చూచినప్పుడు చాలా ప్రశ్నలు వేసినను ఆయన అతనికి ఉత్తరమేమియు ఇయ్యలేదు. ప్రధానయాజకులును శాస్త్రులును నిలువబడి ఆయన మీద తీక్షణముగా నేరము మోపిరి. హేరోదు తన సైనికులతో కలసి, ఆయనను తృణీకరించి,

అపహసించి, ఆయనకు ప్రశస్తమైన వస్త్రము తొడిగించి పిలాతునొద్దకు మరల పంపెను.

**పిలాతు, హేరోదు శత్రువులైయుండి యషువ వలన మిత్రులయిరి : పగలు**

*లూకా 23:12:* అంతకు ముందు హేరోదును పిలాతును ఒకనికొకడు శత్రువులైయుండి ఆ దినమునే యొకనికొకడు మిత్రులయిరి.

ఇక్కడ యషువను మొత్తం నాలుగుసార్లు అక్కడికి ఇక్కడికి త్రిప్పిరి.

మొదటిసారి అన్నా యొద్దకు........................ యోహాను 18:13

రెండవసారి ప్రధానయాజకుల యొద్దకు............ మత్తయి 26:57

మూడవసారి పిలాతు యొద్దకు..................... లూకా 23:1

నాలుగవసారి హేరోదు యొద్దకు.................. లూకా 23:7

**మరలా పిలాతు వద్దకు : పగలు**

*మత్తయి 27:13:* కాబట్టి పిలాతు-నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా, అని ఆయనను అడిగెను. అయితే ఆయన ఒక మాటయైనను అతనికి ఉత్తరమియ్యలేదు గనుక అధిపతి ఆశ్చర్యపడెను.

**పండుగలో ఖైదీని విడుదల : పగలు**

*మత్తయి 27:15-18:* జనులు కోరుకొనిన యొక ఖైదీని పండుగలో విడుదల చేయుట అధిపతికి వాడుక. ఆ కాలమందు బరబ్బ అను ప్రసిద్ధుడైన యొక ఖైదీ చెరసాలలో ఉండెను. కాబట్టి జనులు కూడివచ్చినప్పుడు పిలాతు -నేనెవనిని విడుదల చేయవలెనని మీరు కోరుచున్నారు? బరబ్బనా లేక మెస్సీయ అనబడిన యషువనా? అని వారిని అడిగెను. ఏలయనగా వారు అసూయచేత ఆయనను అప్పగించిరని అతడు ఎరిగి యుండెను.

**పిలాతు భార్య : పగలు**

*మత్తయి 27:19:* అతడు న్యాయపీఠము మీద కూర్చుండి యున్నప్పుడు అతని భార్య-నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు. ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను.

**అధిపతి ఈ ఇద్దరిలో : పగలు**

*మత్తయి 27:21-23:* అధిపతి-ఈ ఇద్దరిలో నేనెవనిని విడుదల చేయవలెనని మీరు కోరుచున్నారని వారిని అడుగగా వారు-బరబ్బనే అనిరి. అందుకు పిలాతు-అలాగైతే మెస్సీయ అనబడిన యషువను ఏమి చేతుమని వారిని అడుగగా-ప్రాను వేయుమని అందరును చెప్పిరి.అధిపతి-ఎందుకు? ఇతడు ఏ దుష్కార్యము చేసెనని అడుగగా వారు-ప్రాను వేయుమని మరి ఎక్కువగా కేకలువేసిరి.

**పిలాతు చేతులు కడుగుకొనుట : పగలు**

*మత్తయి 27:24,25:* పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదేగాని తనవలన ప్రయోజనము ఏమియు లేదని గ్రహించి, నీళ్ళు తీసుకొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొని-ఈ నీతిమంతుని రక్తమునుగూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను. అందుకు ప్రజలందరు వాని రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండవలెను.

**ప్రానువేయుటకు అప్పగించిరి : పగలు**

*మార్కు 15:15,16:* పిలాతు జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవాడై వారికి బరబ్బను విడుదల చేసి యషువను కొరడాలతో కొట్టించి ప్రాను వేయనప్పగించెను. అంతట సైనికులు ఆయనను తీసికొనిపోయి సైనికులందరిని సమకూర్చుకొనిన తరువాత..

**ఆయనను హింసించి కొట్టి తలపైన ముండ్ల కిరీటము పెట్టిరి : పగలు**

*మార్కు 15:17-20:* ఆయనకు ఊదారంగు వస్త్రము తొడిగించి ముండ్లకిరీటము ఆయన తలమీద పెట్టి, యూదులరాజా, నీకు శుభమని చెప్పి ఆయనకు వందనము చేయసాగిరి. మరియు రెల్లుతో ఆయన తలమీద కొట్టి, ఆయనమీద ఉమ్మివేసిరి. మోకాళ్ళూని ఆయనకు నమస్కారము చేసిరి. వారు ఆయనను అపహసించిన తరువాత ఆయన మీదనున్న ఊదారంగు వస్త్రము తీసివేసి, ఆయన బట్టలాయనకు తొడిగించి, ఆయనను ప్రాను వేయుటకు తీసికొనిపోయిరి.

**గొల్గొతాకు తీసుకొని వెళ్ళుట .. పగలు**

*మార్కు 15:21,22:* కురేనీయుడైన సీమోనను ఒకడు పల్లెటూరినుండివచ్చి ఆ మార్గమున పోవుచుండగా, ఆయన ప్రానును మోయుటకు అతనిని బలవంతము చేసిరి. అతడు అలెక్సంద్రునకును రూపునకును తండ్రి. వారు గొల్గొతా అనబడిన చోటునకు ఆయనను తీసుకొని వచ్చిరి. గొల్గొతా అనగా కపాల స్థలము అని అర్థము.

**ఉదయం 9 గంటలకు ప్రాను వేయుట : పగలు**

*మార్కు 15:24,25:* వారాయనను ప్రాను వేసి, ఆయన వస్త్రముల భాగము ఎవనికి రావలెనో చీట్లువేసి, వాటిని పంచుకొనిరి. ఆయనను ప్రాను వేసినప్పుడు పగలు తొమ్మిదిగంటలాయెను. ఇప్పటివరకు ఆయన పట్ల ఏమి జరిగిందో చూసాం. ఇకముందు ఏమి జరగబోతుందో చూడండి. ఉదయం 9గంటలకు మొదలుకొని మధ్యాహ్నం 3గంటలవరకు మధ్యలో ఏమి జరిగిందో చూడండి.

**యూదులరాజు అని మూడు భాషలలో వ్రాయబడుట : పగలు**

*యోహాను 19:19-22:* మరియు పిలాతు-యూదుల రాజయిన నజరేయుడైన యషువ అను పైవిలాసము వ్రాయించి ప్రానుమీద పెట్టించెను. యషువ ప్రాను వేయబడిన స్థలము పట్టణమునకు సమీపమై యుండెను. అది హెబ్రీ, గ్రీకు, రోమా భాషలలో వ్రాయబడెను గనుక యూదులలో అనేకులు దానిని చదివిరి. నేను యూదుల రాజునని వాడు చెప్పినట్టు వ్రాయుము గాని యూదుల రాజునని వ్రాయవద్దని యూదుల ప్రధానయాజకులు పిలాతుతో చెప్పగా పిలాతు నేను వ్రాసినదేమో వ్రాసితినని.

**పరమతండ్రియైన యషువ మెస్సీయ ప్రాను మీద ఉండగా ఆయనను ఎంతమంది అవహసించిరో చూడండి! : పగలు**

**1. అధికారులు**

*లూకా 23:35 :* ప్రజలు నిలువబడి చూచుచుండిరి; అధికారులును-వీడు ఇతరులను రక్షించెను వీడు యెలోహీం ఏర్పరచుకొనిన మెస్సీయ అయిన యెడల తన్ను తాను రక్షించుకొనునని అపహసించిరి.

**2. శాస్త్రులు**

*మత్తయి 27:41,42:* అలాగే శాస్త్రులును పెద్దలును ప్రధానయాజకులును కూడా ఆయనను అపహసించుచు వీడు ఇతరులను రక్షించెను తన్ను తానే రక్షించుకొనలేడు; ఇశ్రాయేలు రాజుగదా, ఇప్పుడు ప్రాను మీదనుండి దిగినయెడల వాన్ని నమ్ముదుము.

**3. సైనికులు**

*లూకా 23:36,37 :* అంతట సైనికులు ఆయనయొద్దకు వచ్చి ఆయనకు చిరకనిచ్చి నీవు యూదల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనుమని ఆయనను అపహసించిరి.

ఐతే వీరు యషువ మెస్సీయను అపహసించిరి మరికొందరు ఆయనను నిందించి దూషించిరి. ఇప్పుడు చూడండి.

**4. నేరస్తుడు**

*లూకా 23:39:* వ్రేలాడవేయబడిన ఆ నేరస్థులలో ఒకడు ఆయనను దూషించుచు నీవు మెస్సీయవు గదా? నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మును కూడా రక్షించుమని చెప్పెను.

**5. ఇద్దరు దొంగలు**

*మత్తయి 27:44:* ఆయనతోకూడ ప్రాను వేయబడిన బందిపోటు దొంగలును అలాగే ఆయనను నిందించిరి. తక్కినవారు మత్తయి 27:49 చూడండి.

**6. ఆ మార్గమున వెళ్ళినవారు**

*మత్తయి 27:39,40:* ఆ మార్గమున వెళ్ళుచుండిన వారు తలలూచుచు దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, నిన్ను నీవే రక్షించుకొనుము. నీవు యెలోహీం కుమారుడవైతే ప్రాను మీద నుండి దిగుమని చెప్పుచు ఆయనను దూషించిరి.

అయితే యషువ మెస్సీయ ప్రాను మీద ఉండగా ఆయనను ఎంతమంది హింసించి, దూషించి, నిందించి, అపహసించి శ్రమలపాలు చేసారో చూసారు గదా! మరియు వారు ఆయన పట్ల అన్ని విధాలుగా చేసినప్పటికీ కూడా ఆయన వారి పట్ల ఎంత విధేయత చూపుచున్నాడో చూడండి. విధేయత అనగా ఏమిటి?

**విధేయత**

*ఫిలిప్పీ 2:7,8:* మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసుకొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడిగా కనబడి, మరణము పొందునంతగా, ఆయన ప్రాను మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను. అందుకే ప్రానుమీద ఆయన వారిని క్షమించెను.

**క్షమించుట : పగలు**

*లూకా 23:34:* యషువ-తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. పరమతండ్రియైన యషువ మెస్సీయ ప్రానుమీద వుండగా అనేకులు ఆయనను హింసపెట్టినప్పటికీ కూడ ఆయన ఎంతో దీర్ఘశాంతం వహించి ఆయన కరుణచూపులతో మంచి వారిని చెడ్డవారిని కూడా ఆయన క్షమించెను.

**ఆయన ప్రాణము విడుచుట : పగలు**

*మత్తయి 27:45-53:* మధ్యాహ్నం మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతటను చీకటి కమ్మెను. ఇంచుమించు మూడు గంటలప్పుడు యషువ -ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను. ఆ మాటకు నా తండ్రీ, నా తండ్రీ నన్నెందుకు చేయి విడిచితివి అని అర్థము. అక్కడ నిలిచియున్న వారిలో కొందరా మాటవిని – ఇతడు ఏలీయాను పిలచుచున్నాడనిరి. వెంటనే వారిలో ఒకడు పరిగెత్తికొనిపోయి స్పంజీ తీసికొని చిరకలో ముంచి, రెల్లున తగిలించి ఆయనకు త్రాగనిచ్చెను. తక్కినవారు ఊరకుండిరి. ఏలీయా అతన్ని రక్షింపవచ్చునేమో చూతుమనిరి. యషువ మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. అప్పుడు యావెఆలయపు తెరపైనుండి క్రిందవరకు రెండుగా చినిగెను. భూమి వణికెను, బండలు బద్దలాయెను, సమాధులు తెరవబడెను, నిద్రించిన అనేకమంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధులలోనుండి బయటకు వచ్చి ఆయన లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి।

యషువ మెస్సీయ మరణముకు సమస్త సృష్టియు వణికిపోయెను. ఆ భయంకరుడు మరణానికి ఇంతకన్నా సాక్ష్యం ఏమి కావాలి?

**శతాధిపతి : పగలు**

*మత్తయి 27:54:* శతాధిపతియును అతనితోకూడ యషువకు కావలియున్నవారును భూకంపములను జరిగిన కార్యములన్నిటిని చూచి, మిక్కిలి భయపడి, నిజముగా ఈయన ఎలోహీం కుమారుడని చెప్పుకొనిరి.

**మధ్యాహ్నం 3 గంటలు మొదలుకొని సాయంత్రం 6గంటల వరకు మధ్యలో ఏమి జరిగిందో చూడండి!**

**అరిమతయియ యోసేపు : పగలు**

*యోహాను 19:38:* అటు తరువాత భయము వలన రహస్యముగా యషువ శిష్యుడైన అరిమతయియ యోసేపు తాను యషువ దేహమును తీసుకొని పోవుటకు పిలాతునొద్ద సెలవడిగెను. పిలాతు సెలవిచ్చెను గనుక అతడు వచ్చి యషువ దేహమును తీసుకొనిపోయెను. ఎందుకంటే ఆ దినము యషువ దేహము ప్రాను మీద ఉండకూడదు.

**మహావిశ్రాంతి దినము**

*యోహాను 19:31-34:* ఆ దినము సిద్ధపరచు దినము; మరుసటి విశ్రాంతిదినము మహాదినము ఆ దేహములు విశ్రాంతిదినమున ప్రానుమీద వుండకుండునట్లు, వారి కాళ్ళు విరగగొట్టించి వారిని తీసివేయించుమని యూదులు పిలాతునడిగిరి. కాబట్టి సైనికులు వచ్చి ఆయనతో కూడా ప్రాను వేయబడిన మొదటి వాని కాళ్ళను రెండవవాని కాళ్ళను విరగగొట్టించిరి. వారు యషువ నొద్దకు వచ్చి అంతకుముందే ఆయన మృతిబొందియుండుట చూసి ఆయన కాళ్ళను విరుగగొట్టలేదు గాని సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్ళును కారెను. ఇది చూచినవాడు సాక్ష్యమిచ్చుచున్నాడు. అతని సాక్ష్యము సత్యమే. మీరు నమ్మునట్లు అతడు సత్యము చెప్పుచున్నాడని ఆయనెరుగును.

**నికోదేము**

*యోహాను 19:39-42:* మొదట రాత్రివేళ ఆయనయొద్దకు వచ్చిన నికోదేము కూడా బోళముతో కలిపిన అగరు రమారమి 150 సేర్ల యెత్తు తెచ్చెను. అంతట వారు యషువ దేహమును ఎత్తికొని వచ్చి యూదులు పాతిపెట్టు మర్యాద చొప్పున సుగంధద్రవ్యములు దానికి పూసి నారబట్టలు చుట్టిరి.

### క్రొత్త సమాధి

ఆయనను మ్రాను వేసిన స్థలములో ఒక తోట ఉండెను. ఆ తోటలో ఎవడును ఎప్పుడును వుంచబడని క్రొత్తసమాధి యొకటి ఉండెను. ఆ సమాధి సమీపంలో ఉండెను గనుక ఆ దినము యూదులు సిద్ధపరచుదినమైనందున వారు అందులో యేసువను పెట్టిరి.

లేఖనముల ప్రకారము అన్నియు సమాప్తమాయెను. 24 గంటలలో ఏమి జరిగిందో మీరు చూసారు గదా ! ఆయనకు తీర్పు ఈ విధముగా ఉన్నది. ఈ లోకంలో ఎవరైన ఒక వ్యక్తిని చంపినట్లయితే అతనికి ఒక సంవత్సరం లేక 2 సంవత్సరాలు పోయిన తరువాత శిక్ష వేస్తారు. కాని ఈయనకు త్వరత్వరగా తీర్పు తీర్చారు.

### ఇంతకీ ఆయన మరణించింది పస్కాపండుగలోనా లేక గుడ్‌ఫ్రైడే లోనా?

పస్కాపండుగ అనేది పాతనిబంధనలో ఉన్నది. అదే పండుగ క్రొత్త నిబంధనలో కూడా వున్నది. లేవీ 23:5, మత్తయి 26:2లో చూడండి. ఇప్పుడు గుడ్‌ఫ్రైడే ఎక్కడుంది?

ఇశ్రాయేలీయులు పాపముల నిమిత్తము పస్కాపండుగలలో పస్కాపశువులనే వధిస్తారు కాని పరమతండ్రియైన యావె యేసువమెస్సీయగా భూమిమీద జన్మించి సర్వమానవులు చేసిన పాపముల నిమిత్తము ఆయనే పస్కా పండుగలో పస్కా పశువుగా వధింపబడెను. 1కొరింథీ 5:7

*లూకా 22:7:* ఆయన సమాధి చేయబడిన తరువాత ఆ స్త్రీలు తెల్లవారుజామున సమాధిని చూడవచ్చిరి. తెల్లవారుజామున ఎందుకు వెళ్ళారు?

### సజీవుడు

*మత్తయి 27:62-69* మర్నాడు అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమున ప్రధానయాజకులును పరిసయ్యులును పిలాతునొద్దకు కూడివచ్చి-అయ్యా, ఆ వంచకుడు సజీవుడై వుండినప్పుడు -మూడుదినములైన తరువాత నేను తిరిగి లేచెదనని చెప్పినది మాకు జ్ఞాపకము వున్నది కాబట్టి మూడవ దినమువరకు సమాధిని భద్రము చేయనాజ్ఞాపించుము వాని శిష్యులు వచ్చి వానిని ఎత్తికొనిపోయి-ఆయన మృతులలోనుండి లేచెనని ప్రజలతో చెప్పిరియేమో అప్పుడు మొదట వంచన కంటే కడపటి వంచన మరి చెడ్డదై యుండునని చెప్పిరి.

### శనివారం

శనివారం ప్రొద్దుగూకే ముందర ఆయన లేచి యున్నాడు గనుక స్త్రీలు సమాధి దగ్గరకు వెళ్ళలేక పోయిరి. ఎందుకంటే కావలివారు అక్కడ ఉన్నారు.

*మత్తయి 28:1* ప్రకారం ఆదివారమున తెల్లవారుచుండగా సమాధిని చూడవచ్చిరి.

*మత్తయి 28:6* ప్రకారం ఆయన ఇక్కడలేడు తాను చెప్పినట్లే ఆయన లేచియున్నాడు.

– బ్రదర్ : రెము.సూరంపూడి
99899 67883

## విశ్వాసులు సమాజమును నడిపించవచ్చునా?

సమాజము అంటే అది సత్యమునకు ఆధారము స్తంభము 1తిమోతి 3:15, సమాజమును నడిపించడానికి పరమతండ్రియైన యావె అపోస్తలులను, ప్రవక్తలను, సువార్తికులను, కాపరులను, ఉపదేశకులను నియమించెను (ఎఫెస్సీ 4:13) విశ్వాసులు ఎవరైనప్పటికీ వారి అధీనంలో ఉండి వారి విశ్వాసమును బలపర్చుకొనుచూ ఆత్మీయ జీవితంలో మంచిగా ఎదగవలసి ఉన్నది.

సమస్యలు రావని బైబిల్లో ఎక్కడా చెప్పబడలేదు. కాని ప్రతీ సమస్యకు పరిష్కారం విడిపోవడం మాత్రం కాదు గాని సమాధానపడటం అనునది ముఖ్యము. సాతాను ఆత్మ ఉన్నవారు విడిపోవడానికే చూస్తారు గాని సమాధానపడరు. ఎందుకంటే సాతానుకు విడిపోవడం అంటేనే ఇష్టం, విడగొట్టడమే ఇష్టం. సాతాను సమాధానకర్త కాడు, కాని అల్లరికి కర్త. ఈ అల్లరికర్త అల్లర్లు సృష్టిస్తాడే గాని సమాధానపడి సంతోషంగా ఉండనివ్వడు. ఆత్మజ్ఞానం లేని విశ్వాసులు, పెద్దలు వాడికి వంతుపాడి పరమతండ్రి మార్గానికి అవమానం తీసుకువస్తారు. సిగ్గు, నీతి వదిలి విశ్వాసులు సమాజములను నడిపించడానికి తయారు అయిపోతున్నారు. పరిశుద్ధాత్మ ఉండదు గాని రాజకీయపు ఆత్మ, నటన, మోసం అలవాటు చేసుకున్నారు.

పాతనిబంధన కాలంలో యావె ఆలయము, ఆలయ బాధ్యతలు పరమతండ్రి లేవీయులకు అప్పగించాడు. ఆలయం, ఆలయ బాధ్యతలు లేవీయులకే గాని విశ్వాసులవి కావు (యెషయా 44వ అధ్యాయం చదవండి). విశ్వాసులు కేవలం ఆరాధించడానికి రావడం, వారు చేయవలసిన పనులు చేయడం, వెళ్ళిపోవడం వరకే గాని, ఆ ఆలయానికి డబ్బు ఎంతవస్తుంది? ఎలా దానిని ఖర్చు చేస్తున్నారు? ఎవరు దానిని ఖర్చుపెడుతున్నారు? అనే ఆరాలు ఎవరూ తీయలేదు. అలా ఆరాలు తీయవలసిన అవసరత కూడా లేదు. లేక యాజకులు సరిగా ఉన్నారా? యాజకులను కనిపెట్టడం, యాజకులలో తప్పులు పట్టడం మొ॥నవి కూడా విశ్వాసులకు లేదు. అది వారి పని కాదు. లేవీయులు చేయు దోషములకు లేవీయులే ఉత్తరవాదులు (సంఖ్యా 18:1). నేను 35 సం॥రాలనుండి చూస్తున్నాను. ఎక్కడైనా మంచిగా సమాజం అభివృద్ధి చెందుతుంటే చాలు అక్కడ సాతాను ఏదో విధమైన శోధన తీసుకువస్తాడు. దానికి బయటవాళ్ళైన అన్యులు బాగానే ఉంటారు కాని భక్తిపరులం అని చెప్పుకునే విశ్వాసులే సాతాను ఆత్మకు బానిసలై సమస్యలు సృష్టిస్తూ ఉంటారు. సమాధానమునకు బదులు సెపరేషన్ కోరుకుంటారు. తప్పుడు తీర్పులు, తప్పుడు ఆలోచనలు కలిగి పరమతండ్రి నామానికే అవమానం, కళంకం తెస్తారు, తెస్తున్నారు.

ఒకచోట ఒక చిన్న సమస్యవచ్చింది. అది నాయకత్వం గూర్చిన సమస్య. తప్పుడు ఆలోచన కలిగిన ఒక యాజకుడు, అతని అధీనములో ఎంతోమంది సువార్తసేవకు సమర్పించుకొని అందరినీ వదిలి అతని దగ్గరకే వచ్చి సేవచేస్తున్నారు. సమాజమును అభివృద్ధిలోకి తీసుకువచ్చారు. అది అభివృద్ధిలోనికి రాగానే ఆ యాజకుడు శరీరసంబంధిగా ఆలోచించి తన కుమారుడినే తన తరువాత యాజకుడిగా (నాయకుడిగా) నిర్ణయించేసాడు. రాజుగా, యాజకుడిగా పట్టాభిషేకం కూడా చేసేసాడు. పట్టాభిషేకం చేసేసి, యాజకుడిగా నిర్ణయించేసాక ఇక ఇతనికి హక్కులు ఏమి ఉంటాయి? మూలన ఒక ప్రక్క కూర్చోవాలి. అంతేకదా! అయితే, కాదు, కాదు, వాడు రాజు ఏమిటి? వాడు యాజకుడు ఏమిటి? నేనే మొత్తం అంతటికి నేనే అని వాడిపై తిరుగుబాటు చేసాడు. దానికి పరిష్కారం ఏమిటి? కొంతమంది విశ్వాసులు తండ్రికి సపోర్టు మరికొంతమంది విశ్వాసులు కుమారునికి సపోర్టు. ప్రక్క ప్రక్కనే పరమతండ్రికి మందిరాలు కట్టి ఎవడి సేవ వాడిది అన్నట్లు సేవ ప్రారంభించారు. ఇది ఎంతవరకూ వాక్యానుసారం? ఇండియాలోని అన్ని ప్రదేశాలు అడుక్కునేవాళ్ళు ఊర్లు పంచుకున్నట్లు వాళ్ళిద్దరూ వాళ్ళకు వాళ్ళే ఊర్లు పంచేసుకుని ఇది నాది- అది నీది అంటూ దెబ్బ-దెబ్బగా నిలబడ్డారు. విశ్వాసుల్లో కొంతమందికి ఇది ఇష్టంలేక బయటకు పోయి ఎవడి ఇష్టానుసారంగా వాడొక సమాజమును కట్టేసుకుని, ఎవడి ఇష్టానుసారంగా వాడు, వాడికి తోచిన బోధ చేసేసుకుంటూ ముక్కచెక్కలైపోయారు. సేవకు సమర్పించుకుని వచ్చామని చెప్పినవారు బ్రతకలేక కొంతమంది భ్రష్టులైపోయారు. కొంతమంది సెపరేట్‌గా సేవ చేస్తున్నారు. అసలు ఈ సమస్యకు పరిష్కారం ఎందుకు లేదు? ఉంది, వాక్యంలో ఉంది. చెప్పితే ఎవడు వింటాడు?

నేనే నాయకుడ్ని, మీరందరూ కేవలం సువార్తికులు అని చెప్పడం సుద్ద తప్పుడు బోధ. మోషేను చూపించి ఈనాడు నేనే మోషేలాంటివాడను అంటే ఎలా కుదురుతుంది? మోషేను పరమతండ్రియైన యావె కేవలం ఇశ్రాయేలీయులకు మాత్రమే నియమించాడు. అప్పటి కాలపరిస్థితులు, అప్పటి విధానాలు వేరు. ఇప్పుడైతే సమాజమునకు అపోస్తలులను, ప్రవక్తలను, సువార్తికులను, కాపరులను, ఉపదేశకులను (ఎఫెస్సీ 4:13, 1కొరింథీ 12:28) నియమించెను. బైబిల్ చెపుతున్న దానిని ప్రక్కకు నెట్టేసి, మన సొంత అభిప్రాయాలు బోధిస్తే ఇలాగే ఉంటాది. విశ్వాసులకి ఏమి బైబిలు తెలిసింది? ఏమి అపోస్తలుల మాదిరి అర్థం అయ్యింది? కొంతమంది బిచ్చగాళ్ళవలె గడ్డలు పెంచుకొని ఏదేదో వేదాంతం మాట్లాడుతున్నారు. ఎవడి ఇష్టం వాళ్ళు నెరవేర్చుకుంటూ పరమతండ్రి వీళ్ళతో మాట్లాడేస్తున్నట్లు, పరమతండ్రే వీళ్ళని నడిపించేస్తున్నట్లు నటించేస్తున్నారు. యాజకులం అని చెప్పుకునేవాళ్ళు కూడా ఎంతసేపూ నేనూ, నా కుమారులు, నా మనమలు అంటూ శారీరక సంబంధంగా ఆలోచిస్తున్నారేగాని, మోషేవలె పరమతండ్రి ఎవరిని నిర్ణయించాడో వాళ్ళకు అప్పగించాలని చూడడం లేదు. మోషే నాయకత్వం తన పిల్లలకు/మనమలకు ఇచ్చాడా? లేక పరమతండ్రి చెప్పిన రీతిగా యెహోషువకు ఇచ్చాడా? ఇక్కడ మరళా కులాల రీతిగా విడిపోవడం, కులాల వాళ్ళకే పడకపోవడం ఇక ఎంతసేపూ ముక్కముక్కలుగా విడిపోవడమే గాని ఎవరిమధ్య సమాధానం ఉండడం లేదు. విశ్వాసులు కూడా వివేకం లేకుండా వాడు కాకపోతే వీడు-వీడు కాకపోతే వాడు అన్నట్లుగా తయారయ్యిపోయారు. ఇక్కడ కొంతకాలం, అక్కడ కొంతకాలం అన్నట్లుగా కాలం గడుపుతున్నారే గాని, పరమతండ్రి మార్గం గూర్చి ఆలోచించడం లేదు.

ఎవరో ఒకతను ఎన్నో బాధలు పడి ఒక సమాజమును కట్టాడు. అది అభివృద్ధిలోకి వస్తుంది. ఈలోగా అక్కడ ఒక చిన్న సమస్య వచ్చింది. ఆ సమస్యను భూతద్దంలో ఏదో పెద్దదిగా చూపిస్తూ ఒక మోసగాడు అతని సమాజమును కాజెయ్యాలని చూసి అక్కడ ఉన్న విశ్వాసులందరూ అతని ఊరికే చెందినవారు, బంధువులు గనుక వాళ్ళతో ఆ యాజకుడిపై తిరుగుబాటు చేసి, అక్కడ సమాజమును విడగొట్టాడు. నిజంగా వీడు పరమతండ్రి బిడ్డ అయితే సమస్యకు పరిష్కారం (సమాధానం) చెయ్యాలి. కాని వీడి గురి అది కాదు. ఎందుకంటే ఇంతవరకూ అంటే పెళ్ళి అయ్యి పిల్లలను కని వాళ్ళమీద, వీళ్ళమీద ఆధారపడి బ్రతికాడేగాని, వాడంతట వాడు వాడి భార్య-పిల్లలకోసం కష్టపడినవాడు కాడు. ఇప్పుడు వీడికి మంచి అవకాశం దొరికింది, ఎలాగైనా సమాజాన్ని విడగొట్టేసి దానికి వీడు కాపరి/యాజకుడు అయిపోవాలి. అది వాడి కుట్ర ఆలోచన. విశ్వాసుల్ని అందర్నీ జాగ్రత్తగా ప్రోగుచేసి, వాళ్ళకి తప్పుడు ఆలోచనలు చెప్పి సమాజమును వాడి వశం చేసుకోవడానికి సన్నాహాలు చేసాడు. వీడు ఎంత మోసగాడంటే..నమ్మించి తడిగుడ్డతో గొంతుకలు కోసే అంత మోసగాడు. చూడడానికి ఏమీ ఎరుగని నంగనాచిలా ఉంటాడు గాని, చాలా క్రిమినల్ బ్రెయిన్, సైలెంట్ కిల్లర్. వీడు వాక్యం ఎరుగని విశ్వాసులకి ఏమి నేర్పాడంటే..

– సమాజాన్ని మనకి వ్రాసి యివ్వమని వాళ్ళతో చెప్పి, సమాజకాపరి దగ్గరకు వచ్చి "సమాజాన్ని వ్రాసి ఇస్తేనే సమాజానికి వస్తారంట లేకపోతే ఎవరూ రారంట" అని చెప్పాడు. పరమతండ్రి యొక్క ఆలయం ఎవరి అధీనంలో ఉంటుంది? యెహెజ్కేలు 44వ అధ్యాయం, ఇశ్రాయేలీయుల 12 గోత్రాలలో యావె ఆలయం ఎవరి అధీనంలో ఉంది? లేవీయుల అధీనంలోనే గదా! మరి వీడు సాతాను కాకపోతే సమస్య ఒకటైతే మందిరంతో వీడికి సంబంధం ఏమిటి? సమాజం వ్రాసి ఇస్తే సమాజానికి వెళతారట అంతేగాని ఆరాధనకు కాదన్నమాట.

- బస్సు వ్రాసి యిస్తేనే బస్సులో ప్రయాణం చేస్తున్నారా?
- స్కూలు వ్రాసి యిస్తేనే స్కూల్లో పిల్లలు చదువుకుంటున్నారా?
- ట్రయిన్ వ్రాసి యిస్తేనే ట్రయిన్‌లో ప్రయాణం చేస్తున్నారా?
- కాలేజి వ్రాసి యిస్తేనే కాలేజీలో చదువుతున్నారా?
- ఆఫీసు వ్రాసి యిస్తేనే ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నారా?
- గుడులు వ్రాసి యిస్తేనే ప్రజలు పూజలు చేస్తున్నారా?
- మసీదులు వ్రాసి యిస్తేనే ముస్లిమ్‌లు నమాజ్‌లు చేస్తున్నారా?
- చర్చిలు వ్రాసి యిస్తేనే క్రైస్తవులు చర్చిలకు వెళ్తున్నారా?

- చూసారా! వీడి సాతాను తెలివితేటలు. లూసిఫర్ కూడా వాడి పాపబీజం బయటపడేవరకు చాలా నమ్మకంగా ఉన్నాడు. యెహెజ్కేలు 28:15, ఎప్పుడైతే వాడి పాపబీజం బయటపడిందో, పరమతండ్రి వాడ్ని క్షమించలేదు గాని నేలను పడేసాడు, మూలకు త్రోసేసాడు. యెహెజ్కేలు 28:16,17, యెషయా 14:12-17.

- ఎలీషా ప్రవక్త ప్రక్కనే ఉంటూ గెహాజీ అనేవాడు ఎంతో చక్కగా జీవించి, లోలోపల పనికిమాలిన ధనాన్ని ఆశించి కుష్ఠురోగం వాడికీ, వాడి సంతానానికి తెచ్చుకున్నాడు. 2రాజులు 5:20-26. ఎలీషా వీడ్ని క్షమించి వదిలెయ్యలేదు. నమ్మకద్రోహం చేసాడు గనుకనే శపించి వదిలిపెట్టాడు. 2రాజులు 5:27.

- మెస్సీయగారిని కూడా ఇస్కరియోతు యూదా అలాగే మోసం చేసాడు. యూదాని మెస్సీయ క్షమించలేదు. "నన్ను అప్పగించువానికి ఎక్కువ పాపం" అని చెప్పాడు. చెలికాడా! నీవు ఏమి చెయ్యాలనుకున్నావో అది తొందరగా చెయ్యి, అన్నాడు. తొందరగానే చేసాడు. ఉరిపెట్టుకుని చచ్చాడు. నమ్మకద్రోహుల బ్రతుకులు ఇలాగే ఉంటాయి. గురువునే అమ్మేసుకున్నాడు కేవలం డబ్బుకోసం. ఇలాంటి నీచస్వభావం గలవారు యేసువ మెస్సీయ సమాజాలలో ఉండడం చాలా బాధాకరం. కోరహు-దాతాను-అబిరాములు చేసిన పనే ఈనాడు అనేకమంది అధికారం కోసం అని చేస్తున్నారు. అది వారి పని కాకపోయినా, ఎదురుతిరిగి అధికారం కోసం ప్రయత్నిస్తూ నీచులుగా మారిపోతున్నారు.

సశేషం..

## ఎడిటర్ నోట్

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. ఈ పత్రిక ప్రస్తుత కాలంలో కేవలం ఒక్క కుటుంబం ద్వారా మాత్రమే 2000 కాపీలు ప్రింట్ చేయబడుచున్నది. మన పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడుచుచూ దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. మన పరిచర్య కొరకై ప్రార్థించండి.

Isaac E. Kusuma
Online AcNo.30961655735
Bank Code 12696
State Bank of India
MALIKIPURAM-533 253
E.G.Dist

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533253. E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved